# ఆలయాలు భారత సంస్కృతికి తార్కాణాలు

**దేవాలయాలతోనే మానసిక ప్రశాంతత: మాధవానంద సరస్వతి**

**చిన్నశంకరంపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఆలయాలు భారత సంస్కృతికి, సంప్రదాయాలకు తార్కాణాలను తోగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి అన్నారు. బుధవారం మండలపరిధి గవ్వలపల్లిలోని మహాగణపతి పంచాయతన దేవాయల తృతీయ వార్షికోత్సవాల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండపారాధన, అభిషేకం, గణపతి హోమం, శివపార్వతులకళ్యాణం, అన్నదానంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, దేవాలయాలను సందర్శించడానికి ప్రతి ఒక్కరూ కొంతసమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికభావన ఎంతో అవసరమన్నారు. ఆలయం మనిషికి నైతికశక్తినిచ్చే సాధనం అని ఆయన అన్నారు. గవ్వలపల్లి, చిన్నశంకరంపేట, కొర్విపల్లి, జంగరాయి, అంబాజీపేట, ఖాజాపూర్, గజగట్లపల్లి, మాందాపూర్, సంగాయపల్లి తదితర గ్రామాలనుండి భక్తులు అధికసంఖ్యలో హాజరై పూజలునిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగివుండాలి

**-గజ్వేల్ సిఐ సైదా**

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**
పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మంచిగా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని, అలాగే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగివుండాలని గజ్వేల్ సిఐ సైదా సూచించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సిఐ మురళితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం చట్టాలపై, సైబర్‌నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్ వినియోగం దాని పర్యవసానాల గురించి, బాల్యవివాహాల గురించి, ఈవ్‌టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
దివ్యాంగుల కొరకు ఈ నెల 20వ తేదీన శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగులకు వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని, సంబంధిత జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, డిఆర్‌డివో, డిడబ్ల్యూవో అధికారుల సమన్వయంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణపై పటిష్టచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మెదక్‌జిల్లా ఆసుపత్రిలో ఈనెల 20వ తేదీన శుక్రవారం ఉచిత వైద్యశిబిరంలో ఈశ్వర్‌దాస్(జనరల్ సర్జన్), సురేందర్(ఆర్థోపెడిక్), పావని(స్త్రీలవైద్యనిపుణులు), డి.కిరణ్(ఈఎన్‌టీ), డాక్టర్ రాజేష్(ఆప్తమాలజిస్ట్), డాక్టర్ గ్రేస్(ఫిజియోథెరపిస్ట్), డాక్టర్ ప్రదీప్(మానసిక వైద్యనిపుణులు), మాధవి(డెంటల్ సర్జన్,) డాక్టర్ కరుణాకర్(ఫిజియోథెరపిస్ట్, ఊపిరితిత్తులు శ్వాసకోశవ్యాధినిపుణులు) నిష్ణాతులైన వైద్యులచే దివ్యాంగులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈసదవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ కోరారు.

## పంచాయతీ కార్మికులకు కనీసవేతనాలు చెల్లించాలి



దుద్దెడలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

**కొండపాక, డిసెంబరు 18, ప్రభాతవార్త**
అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్‌నర్సయ్య అన్నారు. బుధవారం దుద్దెడలో అయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న శాంతియుత ధర్నాకు బయలుదేరిన కార్మికులను అన్యాయంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు అయన తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అరెస్టులుచేయడం సరికాదన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, కార్మికులకు కనీసవేతనం రూ॥ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందిచకపోతే ఈ నెల 27న తహసీల్‌దార్ కార్యాలయాల ముందు, 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్, కొమ్ము నర్సింలు, పిల్లి లచ్చవ్వ, మల్లవ్వ, బాలవ్వ, లక్ష్మినర్సవ్వ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి సన్మానం




పోలీసు సిబ్బందిని సన్మానిస్తున్న నాయకులు

**హత్నూర డిసెంబరు 18, ప్రభాతవార్త:**
శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు కీలకమని సిరిపురం మాజీ ఎంపీటీసీ సభ్యుడు మచ్చ నరేందర్ అన్నారు. కొత్తగా ఉద్యోగంలోకి వచ్చి హత్నూర పోలీస్‌స్టేషన్లో విధులు చేపట్టిన కానిస్టేబుళ్లను, ట్రైనీ ఎస్ఐలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, నగేష్ గౌడ్, మధు, మనేయ్య, మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు ఆందోళన




కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహిస్తున్న ఏఐటియుసి నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
స్వీపర్లను స్కావెంజర్ల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు యాన్ సాయిలు అన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్, స్కావేంజర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలకు 15వేల రూపాయల జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయకార్యదర్శి బి.లక్ష్మి, స్వీపర్, స్కావేంజర్‌లు శ్రీకాంత్, లక్ష్మి, జ్యోతి, నాగమణి, మల్లమ్మ, హాసీన బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతివారానికి రెండుగంటలు శ్రమదానం చేయాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్యలు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 12,20వ వార్డుల్లో తడిచెత్త, పొడిచెత్త, హానికరచెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా మున్సిపల్ నుండి వచ్చే స్వచ్ఛ వాహనంలో వేయాలని సూచించారు. ఎవరైనా చెత్తను రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో వేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కౌడిపల్లి కెవికెకి ఉపరాష్ట్రపతి రాక

## వేదికను పరిశీలించిన కలెక్టర్



సభాప్రాంగణ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్

**కౌడిపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గేట్ సమీపంలో గత డా. రామానాయుడు గ్రామీణ వ్యవసాయ విజ్ఞాన విద్యాసంస్థలో గత కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మలు ఈనెల 25వ తేదీన పర్యటన చేయనున్నట్లు, సమయం తక్కువగా ఉన్నందున ఏర్పాట్లు చురుకుగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఆయన కృషి విజ్ఞాన కేంద్రంలో సభా ప్రాంగణం, హెలిప్యాడ్, సేంద్రియ ఉత్పత్తుల స్టాల్స్ స్థలాల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కెవికెను ఉపరాష్ట్రపతి సందర్శించే నేపథ్యంలో ముందుగా సభాప్రాంగణం, హేలీప్యాడ్, సేంద్రియ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ తదితర ఏర్పాట్లుపై ప్రణాళికాబద్ధంగా అధికారులకు తగు సలహాలు, సూచనల ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సమయం దగ్గర పడతున్నందున ఏర్పాట్లు చురుకుగా సాగాలని విజ్ఞానకేంద్రం నిర్వహకులకు, ప్రభుత్వం తరపున చేస్తున్న ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేయాలని ఆదేశించనట్లు ఆయన తెలిపారు. ఉపరాష్ట్రపతిని తీసుకువచ్చే హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దింపేందుకు సహాయపడే హెలిప్యాడ్‌ను రైతుల భూమిలో ఏర్పాటు చేయుచున్నందున కార్యక్రమం అనంతరం తిరిగి వారికి భూమిని చదును చేసి అప్పజెప్పాలని ఆయన తెలిపారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు, వాటి వివరాలు రైతులతో ఉపరాష్ట్రపతి ముఖాముఖి తెలుసుకోవడానికి చేసిన ఏర్పాట్లు అతిథులను ఆకట్టుకునే విధంగా ఉండాలని ఆయన అన్నారు. కెవికె నిర్వహించే సభాప్రాంగణంలో సేంద్రియ వ్యవసాయంపై 500 మంది రైతులు, ఇతర రైతులు 300 మంది వరకు రాబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నర్సాపూర్ ఆర్డీవో మహీపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త సంబాజీ దత్తాత్రేయ నస్కర్, డా. రవి కుమార్,

# కామన్ డైట్ మెనూ పక్కాగా అమలుచేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
విద్యార్థులకు కామన్ డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని పరిశీలించి, కామన్ డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకటే కామన్ డైట్ అమలు చేస్తుందని, రోజు వారి అందించే డైట్ వివరాలు ఫ్లెక్సీని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.



విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సిఎం కప్ క్రీడల పోటీలు



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 18, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మూడో రోజు విజయవంతంగా కొనసాగుతున్న సిఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీలు. జిల్లా కలెక్టరేట్‌లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లి జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలపాలని కోరారు. స్విమ్మింగ్ పూల్‌లో ఈతల పోటీలను టిఎస్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ, డివైఎస్ఓ కాసిమ్ బేగ్, స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ ప్రారంభించారు. అనంతరం ఈతలపోటీలో గెలిచిన స్విమ్మర్స్‌కు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ ఓ.ఖాసీంబేగ్, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ జావిద్ అలీ, ఎస్‌జిఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్య, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కౌన్సిలర్ సోహెల్ అలీ, షర్ఫుద్దీన్, పీడీలు, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జీవో ప్రకారం ఆర్‌పిలకు వేతనాలు

**-రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభద్ర**

**గజ్వేల్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**
ఆర్‌పిలు అందరికి జీవో నెం.60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, బకాయిపడ్డ ఆరు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఆర్‌పిల సంఘం సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సుభద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ మెప్మా ఆర్‌పిల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూపులు ఏర్పాటు చేసి పొదుపు డబ్బులు జమ చేపిస్తూ, కొత్త రుణాలను, శ్రీనిధి అనేక రూపాలలో ద్వాక్రా గ్రూప్ సభ్యులకు రుణాలను మంజూరు చేయించడం జరుగుతుందని, తిరిగి డబ్బులను బ్యాంకులో నమోదు చేసే విధంగా సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరవేస్తున్నట్లు తెలిపారు. కానీ ఆర్‌పిలకు వేతనాలు ఇవ్వకుండా, పెంచకుండా వేధింపులకు గురిచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపుకార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, ఆర్‌పిల సంఘం నాయకులు కల్పన, పద్మ, ఫాతిమా, మనోహరి, లావణ్య, సుధారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌పిలు

## పత్తిపంటపై క్షేత్ర దినోత్సవం




సాగవుతున్న హెచ్‌డిపిఎస్ పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

**చౌటకూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోన వెండికోల్ గ్రామంలో రైతు ఆర్ లక్ష్మణ్ సాగు చేస్తున్న హెచ్‌డిపిఎస్ పత్తి పంటపై బుధవారం వెండకోల్ ఏరువాక కేంద్రం సంగుపేట్ ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన పత్తి పంట సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. ఎకరా భూమిలో 25 వేల వరకు మొక్కలు వస్తాయన్నారు. పంట తొందరగా చేతికి అందుతుందన్నారు. పూత కాత ఎక్కువ వచ్చినట్లు గుర్తించామన్నారు. యాసంగి పంట విత్తుకొనుటకు ఆస్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతులు, ఏరువాక కేంద్రం వైపి 2 రేఖా మనోజ్, వైపి 1 ఎస్ శ్రీకాంత్, ఆకాశ్ తదితరులు ఉన్నారు.

## బైండ్ల కులాన్ని ఎస్సీఎలో చేర్చాలి

**కొండపాక, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఎస్సీ మాదిగ కులంలోని ఉపకులాలైన, ఏకసారూప్యత కలిగిన సమూహలైన గ్రామదేవత పూజరులు బైండ్ల, పంబాల, కొలుపుల, ద్యావతి, అసాదుల, పోతరాజులను ఎస్సీ కులం ఎ గ్రూపులో చేర్చాలని కోరుతూ బైండ్ల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారపాక శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ వర్గీకరణ ఎకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తార్‌ను కలిసి వినతిప్రతం అందించారు. మాకులాలను వెనుకబడినకులంగా గుర్తించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి



అధికారుల సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్

**నర్సాపూర్, డిసెంబరు 18: ప్రభాతవార్త:**
అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అదేవిధంగా వార్డు అధికారులు వార్డు ప్రజలకు అందుబాటులో ఉండాలని మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గాప్పగారి అశోక్‌గౌడ్ అధికారులకు సూచించారు. బుధవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతన అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లులేని నిరుపేదలను లబ్దిదారులగా ఎంపిక చేయాలన్నారు. పట్టణంలో ఇంటిపన్ను వసూలు వేగవంతం చేయాలని, మంచినీటి బోర్ మోటార్ల నిర్వహణ, నీటిని వృధా చేయకుండా చేపట్టవలసిన చర్యలపై పలుసూచనలు ఆదేశాలు ఇచ్చారు. వార్డు అధికారులు తమ వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వార్డులోని సమస్యలు త్వరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. తడి, పొడి, హానికరచెత్త సేకరణ, మురికికాలువలను తీసిన చెత్తమట్టిని వెంటనే తొలగించి రోడ్లలో ఉండకుండా వెంటనే తీసివేయాలన్నారు. వీధిదీపాలు సక్రమంగా నిర్వహించేందుకు సిబ్బందికి తగు ఆదేశాలు జారీచేశారు. మున్సిపల్‌లో నూతనంగా విధుల్లో చేరిన నలుగురు వార్డు అధికారులకు శుభాకాంక్షలు తెలిపి విధినిర్వహణలో వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్లు భూపాల్, వినీత్ వార్డు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి(ఎఫ్) మండలశాఖాధ్యక్షుని నియామకం




నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర శాఖాధ్యక్షులు

**హత్నూర డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఐఎన్‌టియుసి (ఎఫ్) నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండలం కార్మిక విభాగం అధ్యక్షులుగా దౌల్తాబాద్ గ్రామానికిచెందిన భట్టు మారుతిరాజు నియమితులయ్యారు. బుధవారం రాష్ట్ర ఐఎన్‌టియుసి(ఎఫ్) అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం నియామక పత్రాలను హైదరాబాద్‌లోని, రాష్ట్ర కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఎర్ర రాజశేఖర్ గౌడ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్ హత్నూర కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాన్‌చెరువు నరేందర్ చెన్నారెడ్డి ఆకుల నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారుతి రాజు మాట్లాడుతూ త్వరలోనే కార్మిక విభాగం మండల కమిటీని ఏర్పాటుచేసి హత్నూర మండల కార్మికుల హక్కుల కోసం పోరాడతామని తెలియజేశారు.

## హెడ్ కానిస్టేబుల్‌పై దాడి-వ్యక్తి రిమాండ్

**పుల్‌కల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
పుల్‌కల్ పోలీసు ఠాణాలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దాడిచేసిన మండల కేంద్రమైన పుల్‌కల్‌కు చెందిన పెద్దలోడి సంగమేశ్వర్(41)ను బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... ఈనెల 16వ తారీఖున రాత్రి 8గంటల ప్రాంతంలో బస్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్న సంగమేశ్వర్‌ను సముదాయించినా వినకపోగా, హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణను బూతుమాటలు తిడుతూ గాయపర్చాడన్నారు. హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన సంగమేశ్వర్‌పై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**కొల్చారం, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం గ్రామశివారులో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై లోతువాగు సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన పిట్ల స్వప్న (26), పిట్ల శ్రీనులు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతిచెందగా, శ్రీనుకు తీవ్రగాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి మామ పిట్ల సంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్‌గౌస్ తెలిపారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

**కొల్చారం, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
చేపలవేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామశివారులో మంజీరా వాగు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన జలగం ఏసు (36) ఈనెల 16వ తేదీన ఇంటి నుండి చేపలవేట కోసం వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో సమీప ప్రాంతాల్లో వెతుకగా బుధవారం మంజీరానది వద్ద ఓ గుండుపై మృతిచెంది ఉండడం గమనించినట్లు తెలిపారు. మృతునికి ఫిట్స్ వచ్చేదని కుటుంబీకులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలపరిధిలోని ఏడుపాయల సమీపంలోని విఠల్‌గౌడ్ షెడ్డు సమీపాన నది ఒడ్డున చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తివివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన బలుపాటి ఆనంద్(33) కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. గత కొన్నిరోజులుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈనెల 15న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆనంద్ రాత్రికి ఇంటికి తిరిగిరాలేదు. బుధవారం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరానది ఒడ్డున చెట్టుకు వ్యక్తి ఉరివేసుకుని ఉండటాన్ని గమనించి వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించగా ఆనంద్‌శవంగా గుర్తించామన్నారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

## ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రజలకు శుభవార్త

**ఆదిభట్ల డిసెంబరు 18 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గారు శుభవార్త తెలిపారు. ఆదిభట్ల మున్సిపాలిటీ వ్యాప్తంగా సుమారుగా రెండు కోట్లతో త్రాగునీరు సిసి రోడ్లు భూ గర్భ డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమస్యలకు సంబంధించిన కౌన్సిల్ తీర్మానం సైతం ఇప్పటికే పూర్తయినట్లు వెల్లడించారు. త్వరలోనే ప్రతీ కాలనీకి తాగునీరు అందేలా చూస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే ఆదివార్ల మున్సిపాలిటీ ఆద ర్శంగా నిలిచేటట్లు చేస్తానని ఈ సందర్భంగా ప్రజలందరికీ హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన వద్దకు తీసుకురావాల్సిందిగా కోరారు.

## దుద్యాల్ లో సీఎం అల్పాహారం ప్రారంభం



అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ

**దుద్యాల,డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయరామరావు, మాజీ ఎంపీపీ మేర్గు వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూరి, బోండా, ఇడ్లీ, వడ వంటి టిఫిన్స్ విద్యార్థులకు అల్పాహారం రూపంలో అందిస్తారన్నారు. ఏ విద్యార్థి కూడ ఆకలితో ఉండకూడదు అన్నది ముఖ్యమంత్రి కల అని పేర్కొన్నారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం విద్యార్థులు ఆరోగ్యంగా, శారీరకంగా ధృఢంగా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు. ఆరోగ్యవంతమైన శరీరం ఉంటే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, బాగా చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, శ్రీశైలం గౌడ్, సత్యనారాయణ, పిఏసీఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా, శ్రీకాంత్ ఉపాధ్యాయులు సుధాకర్ రావు, మల్లప్ప, ముకుంద్ రెడ్డి, రమేష్, సాలీ బాయి, తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్‌లో..**



**బొంరాస్‌పేట్,డిసెంబరు18,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం నాణ్యమైన అల్పాహారం కార్యక్రమంను బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఆకలితో ఏ విద్యార్థి కూడా ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సీఎం ఈ కార్యక్రమంను ప్రారంభిం చడం జరిగిందన్నారు.ఈ ఆవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని పాఠశాలకు అధికసంఖ్యలో హాజరుకావాలని ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.పాఠశాలకు ముఖ్యఅతిథులుగా వచ్చిన గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి,సీఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ,పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్‌ను పాఠశాల ఎచ్ఎం వెంకట్‌రెడ్డి శాలువతో సన్మాన కార్యక్రమంను నిర్వహించారు.రుచికరమైన అల్పాహారంను విద్యార్థులకు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యా యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి,విద్యాధికారి హరిలాల్,ఎచ్ఎం వెంకట్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ,జిల్లా ఉపాధ్యాక్షులు అంజిల్‌రెడ్డి,పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్, డైరెక్టర్ మల్లేషం,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,ఉపాధ్యాయులు కిషన్, సర్దార్,ప్రశాంత్,,పాఠశాల చైర్మన్,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పంట వివరాల నమోదు పరిశీలన



పలు సూచనలు చేస్తున్న ఏడీఏ శంకర్‌రాథోడ్

**దుద్యాల,డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని గౌరారం గ్రామంలో ఖరీఫ్‌లో నమోదు చేసిన పంటల వివరాలను కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ పరిశీలించారు. వరి కొయ్యలను కాల్చరాదన్నారు. దుక్కిలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎకరానికి 50 కేజీలు వరి కొయ్యలపై చల్లి దమ్ము చేసుకోవాలన్నారు. దీంతో కొయ్యల అవశేషాలు పూర్తిగా కుళ్ళిపోతాయన్నారు. ఫాస్పరస్, సల్ఫర్ పంటలకు ఉపయోగకరంగా మారుతాయన్నారు. మట్టిలో జీవసత్వం పెరిగి రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. పంటలు అధిక దిగుబడులు సాధించ వచ్చాన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. రబీ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని ఏఈఓ భావనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ అభినందనీయం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి**

**గజ్వేల్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**

డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో డ్వాక్రా మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సుమారు 610 మహిళా సంఘాలు ఉన్నాయని, ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికి ప్రభుత్వం నుండి చీరలు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్, శ్రీనిధి పథకం ద్వారా డ్వాక్రా సంఘానికి రూ.10 లక్షల రుణం అందించిందన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లులేని నిరుపేదలకు రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని సారిక శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు.

# సఫాయిల అభివృద్ధికి కృషి చేయాలి

**సఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సఫాయి కర్మచారుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ చైర్మన్ ఎం.వెంకటేశం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సమావేశ మందిరంలో సఫాయి కర్మచారుల జాతీయ కమీషన్ చైర్మన్ ఎం. వెంకటేశం సఫాయి కర్మచారులకై జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న పథకాల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా అధికారులు, జీ.హెచ్.ఎం.సీ అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సఫాయి కర్మచారులకు పునరావాసం కల్పించుటలో ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సఫాయి కర్మచారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు వేతన స్లిప్, పిఎఫ్, ఈఎస్ఐ, బీమా అందిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్లు తెలిపారు. సఫాయి కర్మచారులు అశుభ్రమైన ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వీరు నివసించే ప్రాంతాలలో సంవత్సరానికి రెండుసార్లు తప్పని సరిగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సఫాయి కర్మచారులకు ఉపాధి కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లలో కర్మచారులను నియమించి వీరికి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను అందించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాలు వారు సద్వినియోగపర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా కార్మికులకు ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సఫాయి కర్మచారులకు ప్రధానమంత్రి భీమా యోజన స్కీమ్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు.అంతకుముందు జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రామారావు, జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి నవీన్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు, సఫాయి కర్మచారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 18, ప్రభాతవార్త**

మెప్మా రిసోర్సు పర్సన్‌ల (ఆర్పీల) సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగ ఆందోళనలు చేపట్టనున్నట్లు మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్ హెచ్చరించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు మెప్మా ఆర్పీలు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ హరితహారం, పట్టణప్రగతి, తడిచెత్త,పొడి చెత్త, స్వచ్ఛసర్వేక్షణ్, డబుల్‌బెడ్‌రూమ్‌ల సర్వే, అనాధ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ బిఎల్‌ఓల డ్యూటీలు, మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించటం, స్త్రీనిధి పని పలు రకాల పనులు ప్రభుత్వం మెప్మా ఆర్పీలతో చేయిస్తుందని అన్నారు. వీరికి నెలకు జీతం మాత్రం 6వేల రూపాయలు మాత్రమే ఇస్తుందని, ఇది ఎంత వరకు సబబు అని దారుణమని అన్నారు. 6వేల రూపాయలతో కుటుంబాలను ఎలా నడుపుతారని అన్నారు. ప్రజాప్రతినిధుల కుటుంబాల వారు 6వేల రూపాయలతో నడపగలరా అని ఆయన ఎద్దేవా చేశారు. జిఓ 60ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, 10లక్షల రపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని, ఒకే రకమైన డ్రెస్ కోడ్ రాష్ట్ర వ్యాప్తంగ ఉండేలా చూడాలని, గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అధికారుల వేధింపులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ తరువాత మెప్మా ఆర్పీల జిల్లా కమిటీని ఎన్నుకోవటం జరిగిందని జిల్లా అధ్యక్షులుగా ఎస్.బాలమణి, కార్యదర్శిగా సిహెచ్ నంద, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మి, వి.కవిత, సహాయ కార్యదర్శులుగా వినోద, పి.జ్యోతి, కోశాధికారిగ ఎస్.సునీతలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

**శామీర్‌పేట, డిసెంబరు 18, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖోఖో పోటీలకు తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పిఇటి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నుంచి ఎంపికైన ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి, ఉపాధ్యాయులు,పిఇటి అభినందనలు తెలియజేశారు. ఇటీవల తాండూరు పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖోఖో అండర్-17 బాలుర విభాగంలో తూంకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు కృపాశేఖర్ (9వతరగతి), ఆదిత్య (8వతరగతి)లు ఉత్తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఇటి సత్తిరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 21నుంచి 24వరకు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో వారు పాల్గొనటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగ ఎంపికైన విద్యార్థులు మరింత క్రీడల్లో మరింత ప్రతిభను చాటి పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకరావాలని హెచ్ఎం వసంతకుమారి సూచించారు.పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 18, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటూ ధర్నాను కొనసాగిస్తున్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా చేశారు. అదే విధంగ ఖమ్మం జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగి సమ్మెలో,ధర్నాలో పాల్గొంటూ స్ట్రోక్ వచ్చి మృతిచెందటంతో ఆమె చిత్రపటంను సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో సంతాపం తెలియజేసి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు జిల్లాలోని వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల వారు మద్దతు తెలిపి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో రాజ్‌భవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, డిసెంబరు 18, ప్రభాతవార్త**

ఛలో రాజ్‌భవన్ కార్యక్రమానికి టిపిసిసి పిలుపు నివ్వటంతో తూంకుంట మున్సిపాల్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండలాల కాంగ్రెస్ నాయకులు నగరానికి తరలివెళ్లారు, బుధవారం తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డుల నుంచి తరలివెళ్లారు. అమెరికాలో గౌతమ్ ఆదాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలను ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించిందని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ జడ్పీమాజీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు సురేందర్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, వి.మురళీగౌడ్, పి.లక్ష్మినారాయణ, పి.ధర్మారెడ్డి, ఎం.డి జాఫర్, జి.ప్రదీప్, కె.సుధాకర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, వి.శశాంత్, భాను, వెంకటేశ్, కె.భరత్, ఎంసిపల్లి మండల నాయకులు శశిధర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగడికిష్టాపూర్ పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల అందజేత

**మర్కుక్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు బుధవారం గజ్వేల్ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో గతంలో మేనేజర్‌గా పనిచేసిన చంద్రశేఖర్ గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలను సందర్శించినప్పటికి ఇప్పటికీ చాలా అభివృద్ధి చెందిందని, విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలా కాకుండా కార్పోరేట్ పాఠశాలలా ఉందని అన్నారు. వచ్చే ఫిబ్రవరి నెలలో మళ్ళీ వచ్చి పాఠశాలకు ల్యాప్‌టాప్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, సంతోషిమాత, హారిక, చిన్నికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 18, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపి ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని సంఘీభావం తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా వంట చేసి ఇస్తారని ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నందున ప్రభుత్వం స్పందించాలన్నారు. వేతనాలు, పెండింగ్ బిల్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

## పొన్నాల్‌లో ప్రమాదవశాత్తు మహిళ మృతి

**శామీర్‌పేట, డిసెంబరు 18, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామానికి చెందిన ఉదారి భాగ్య (40) తన గదిలో నిద్రిస్తూ ప్రమాదవశాత్తు క్యాండిల్ నిప్పు చీరకు అంటుకుని మృతిచెందారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలో ఆమె నిద్రలో ఉండగ ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం పొన్నాల్ గ్రామానికి చెందిన ఉదారి భాగ్యకు ఇద్దరు సంతానం అని, భర్త కూలి పనికి కరీంనగర్ వెళ్లినట్లు, భాగ్యకు మద్యం త్రాగె అలవాటు ఉందన్నారు. కరంటు బిల్లు చెల్లించకపోవటంతో ఇంటి కరంట్ కట్ చేశారు. ఇంట్లో వేరే గదిలో భాగ్య మరిది, అతని భార్య ఉంటారని అన్నారు. మంగళవారం రాత్రి భాగ్య మద్యం సేవించటంతో కరంటు లేకపోవటంతో క్యాండిల్ పెట్టుకుని పడు కున్నట్లు, ప్రమాదవశాత్తు క్యాండిల్ వల్ల బెడ్‌షీట్ నిప్పు అంటుకుని భాగ్య చీరకు మంటలు అంటుకోవటంతో ఆమె ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు ఉన్నట్లు భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో దామరకుంట విద్యార్థిని

**మర్కుక్, డిసెంబరు 18 ప్రభాతవార్త:**

ఇటీవల నిర్వహించిన విద్యార్థి విజ్ఞాన్ మంతన్ 2024 జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో మండల పరిధిలోని దామరకుంట పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని దాల్ పూజ జూనియర్ విభాగంలో తృతీయ స్థానం గెలుచుకుంది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరాములు విద్యార్థిని పూజను అభినందిస్తూ సంస్థ ద్వారా అందజేసిన ప్రశంసాపత్రంను అందజేశారు. అలాగే టాలెంట్ పరీక్షలో పాల్గొన్న మిగతా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పాఠశాల కో-ఆర్డినేటర్ వై.చిన్నబ్రహ్మయ్యను కూడా అభినందించారు. అలాగే స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్లో 2024 జాతీయ స్థాయి వినూత్న ఆలోచనలు సేకరణలో భాగంగా పాఠశాల నుండి ఆరు టీమ్స్ ద్వారా ఆరు వినూత్న ఐడియాలను, ప్రాజెక్టు నమూనాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచిన సందర్భంగా 18 మంది విద్యార్థులకు, గైడ్ టీచర్ వై.చిన్నబ్రహ్మయ్యలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రాజెక్టు అభివృద్ధి కోసం 1,20,000 నుండి 1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మాజీ ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని మైత్రి ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60వేల చెక్కును బుధవారం తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మోహన్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు కరుణాకర్, నాయకులు జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, మల్లేష్, స్వామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగుపై రైతులు అవగాహన కలిగివుండాలి

**-జిల్లా వ్యవసాయాధికారిణి రాధిక**

**మర్కుక్, డిసెంబరు 18 ప్రభాతవార్త:**

రైతులు వివిధ పంటలు, వ్యవసాయ సాగుపై అవగాహన కలిగివున్నప్పుడే అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి రాధిక తెలిపారు. బుధవారం మండలకేంద్రం మర్కుక్ రైతు వేదికలో పట్టు, ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయిల్‌ఫామ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రైతులు ఉద్యానవన, పట్టుపై అవగాహన పెంచుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌ఫామ్‌తో రైతులకు ఎక్కువ దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. పంటల సాగు పట్ల రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి సాగులో ముందుకు సాగాలని దాంతో రైతులు ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు మరియు ఉద్యానవన శాఖ అధికారిణి సువర్ణ, ములుగు వ్యవసాయ సంచాలకులు అనిల్, గజ్వేల్ డివిజన్ హార్టికల్చర్ అధికారిణి సౌమ్య, జిల్లా ఆయిల్‌ఫెడ్ అధికారి అనిల్, ఏఈఓలు రజినికాంత్, విష్ణువర్ధన్, మీనాక్షి, ఆయిల్‌ఫెడ్ అధికారులు శంకర్, విజయ్, రైతులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో మాజీ సర్పంచ్

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లిఖార్జున్‌గౌడ్**

**షాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. బుధవారం కుర్వగూడలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 110మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## డబిల్‌పూర్ పాఠశాలకు రూ.9 లక్షల సిఎస్ఆర్ నిధులు అందజేసిన అడ్వంట కంపనీ



డబిల్‌పూర్ గ్రామ పాఠశాలలో పనులు ప్రారంభించిన అడ్వంట కంపనీ ప్రతినిధులు

**మేడ్చల్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎళ్లవేళలా ఉంటుందని అడ్వంట కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఫ్లోరింగ్ టైల్స్ వేయడానికి గాను అడ్వంట కంపనీ రూ 9 లక్షల సిఎస్ఆర్ నిధులను అందజేసి, నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ కంపెనీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. కాగా గొప్ప సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్న అడ్వంట కంపెనీ యాజమాన్యం తమ గ్రామ పాఠశాలకు నిధులు వెచ్చించడం అభినందనీయమని మేడ్చల్ మాజీ ఎంపిపి రజిత రాజుమల్లారెడ్డి, డబిల్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వంట ఎంటర్ ప్రైసెస్ లిమిటెడ్ కంపెనీ గ్లోబల్ సీడ్ ప్రొడక్షన్ ప్లానర్ జి.వెంకటరఘురామ్, సిఎస్ఆర్ మేనేజర్ రణిత, ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ పరమేష్, సేఫ్టీ లీడ్ లాగ సతీష్, సప్లై చైన్ ప్లానర్ శశి శేఖర్, పర్చస్ ఎగ్జిక్యూటివ్ సోమ్ నాథ్, గ్రామ నాయకులు భాగ్యరెడ్డి, గౌస్, పి.శ్రీనివాస్, తలారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన పూర్తి చేసేలా ప్రభుత్వంకు తెలియజేస్తాం




నిరాహారదీక్షకు సంఘీభావం తెలుపుతున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నర్సింహులు తదితరులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో గత 13 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోరుతామని తెలంగాణ టిడిపి మాజీ అధ్యక్షులు-పొలిట్‌బ్యూరోసభ్యులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహారదీక్షలు బుధవారంతో 18వ రోజులకు చేరాయి. టిడిపి నాయకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాహారదీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి మండల టిడిపి కార్యవర్గసభ్యులు వేముల సంజీవగౌడ్, శిష్టా సూర్యనారాయణరావు, సామల జగన్మోహన్‌రెడ్డి, పాటి సురేందర్‌రెడ్డి, తలతాటి మహేశ్‌బాబులు దీక్షలో కూర్చున్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు-రాష్ట్ర మాజీ అధ్యక్షులు బకి ్కని నరి ్సంహులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, మేడ్చల్ ఇంచార్జ్ సుంకరి వెంకటేశ్‌లు దీక్ష శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆర్ఓబీ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహదారులు వేం నరేందర్‌రెడ్డి ద్వారా తెలియజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేఏసీ సభ్యులు అల్లు కమలాకర్, బచ్చు నగేశ్‌గుప్త, మొల్గురం జంగయ్య, ఎండి. సిరాజ్, రొడ్డ యాదగిరి, జిట్ట సాయికుమార్, ఎం.ఎ.ఖలీల్, సార శ్రావణ్‌గౌడ్, మన్నె నర్సింగ్‌రావు, బోగ అర్జున్, జ్ఞానేశ్వర్, జహంగీర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు చైర్మన్ ఆర్థిక సహాయం

**పాపన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరుగనున్న నేషనల్ బాలంగ్ కార్యక్రమానికి తరలివెళుతున్న పాపన్నపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు విద్యావేత్త మామిడి సుధాకర్‌రెడ్డి తన వంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల శాఖ అధ్యక్షులు మంగ నర్సింలు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్‌కు అందచేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం గజ్వేల్ పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకున్న ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధిని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్, జిన్నా కృష్ణ, దంతూరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

BHARAT PETROLEUM CORPORATION LIMITED (BPCL), a company incorporated under the Indian Companies Act, 1913, intends to take on lease a vacant land measuring 670.56 square Meters, located in Sy No. 959/ఆ/1/1/4 of Ameenpur Village & Mandal, Sangareddy. The property is bounded **East** by Beeramguda to Kistareddypet 100 ft Road, **West** by Open land of Gaddam Mounika, **South** by land of Kamisetty Krishna Chaitanya, **North** by open land of Gaddam Mounika. The titleholder of the property, Mrs. Gaddam Mounika, residing at H.No. 8-7-94/JKE/South Part, Hasthinapuram South, Ranga Reddy 500079 is offering the plot on lease to BPCL for a period of 20 years. Any person other than Mrs. Gaddam Mounika who has any right or claim over the said property is hereby requested to notify BPCL at the address provided below within 10 days from the date of this publication.

**TERRITORY MANAGER, BPCL Retail Territory Office, H. No. 6-135/1 & 2, 1st Floor, GN Complex, Arya Nagar, Hyderabad, Nizamabad-503230.**

## అర్బన్ పార్క్ అభివృద్ధికి నిధులు కేటాయించండి



వినతిపత్రం అందుకుంటున్న కేంద్ర పర్యావరణ, వన్యశాఖ మంత్రి భూపేందర్‌యాదవ్

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** నర్సాపూర్..హైద్రాబాద్ జాతీయ రోడ్డులోగల అటవీప్రాంతంలో ఏర్పాటుచేసిన అర్బన్ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ కేంద్రమంత్రికి వినతిపత్రం సమర్పిం చారు. ఈమేరకు పాపగారి రమేశ్‌గౌడ్ ఢిల్లీలో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో కేంద్ర పర్యావరణ, వన్యశాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పాపగారి రమేశ్‌గౌడ్ కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నర్సాపూర్‌లోని అర్బన్ పార్కు అభివృద్ధి చేయ డానికి ఐదుకోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు పాపగారి రమేష్‌గౌడ్ తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐ బి.లింగం, వైఫర్ ప్రిన్సిపాల్ రమేశ్

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం అన్నారు. నర్సాపూర్ సమీపంలోని విష్ణుఫార్మసీ కళాశాలలో విష్ణు కప్ 2024క్రీడలను ప్రారంభించారు. ఈక్రీడలు ఈనెల 17 నుండి 21 వరకు ఐదురోజులపాటు కొనసాగుతాయి. ఈక్రీడల్లో క్రికెట్, బ్యాట్మెంటల్, త్రోబాల్, కబడ్డీ వంటివి నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐ బి.లింగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈక్రీడలతో శరీర దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతాయన్నారు. విద్యార్థులు వీడియోగేమ్స్‌లకు బానిస కాకూడదని సూచించారు. అనంతరం వైఫర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రమేష్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఓటమిచెందిన వారు నిరాశ చెందకుండా తిరిగి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈక్రీడాపోటీల్లో రాష్ట్రంలోని పలు ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వైఫర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రమేష్, బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, నర్సాపూర్ ఎస్సై బి.లింగం, అడ్మిన్ డిపార్ట్మెంట్ సురేష్, కోఆర్డినేటర్లు మురళీధర్, శ్రావణి, అధ్యాపకబృందం, సాయికృపరాజా, సూర్యం, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు



ర్యాలీలో పాల్గొన్న మెదక్‌జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో మెదక్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు.

ఈ చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో భాగంగా నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు. అనంతరం రాజ్‌భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసిసి ఇంచార్జి దీపదాస్‌మున్షి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావులతో కలిసి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, నర్సింహాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలిసంఘం సంయుక్త రాష్ట్రకార్యదర్శి నియామకం

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్తకార్యదర్శిగా నర్సాపూర్ పట్టణానికి చెందిన బొమ్మిరాల పద్మనాభం నియామకమయ్యారు. ఈమేరకు బొమ్మిరాల పద్మనాభంను రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ నియమించడం జరిగింది. ఈరోజు హైదరాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామకపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మనాభం మాట్లాడుతూ రాష్ట్ర సంయుక్తకార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్‌కు, జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు, నియామకానికి సహకరించిన కుల బంధువులందరికీ ధన్యవాదములు తెలియజేశారు. పద్మశాలి కులస్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారికి ప్రభుత్వంనుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలను అందేవిధంగా కృషిచేస్తానని రాష్ట్ర పద్మశాలిసంఘం రాష్ట్ర సంయుక్తకార్యదర్శిగా ఎన్నికైన బొమ్మిరాల పద్మనాభం తెలిపారు.

## అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

**కెవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 18, ప్రభాతవార్త**

కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళిచేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కోరారు. ఈ మేరకు కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, కార్యదర్శి అశోక్‌లు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వారు మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ఎస్ఎస్ బీజేపీకి ఉన్న అవగాహనను వ్యక్తం చేశారని, అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారని అన్నారు. దారుణమైన అహంకారచర్యను అందరూ ఖండించాలన్నారు. ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలపడం హర్షణీయమన్నారు. ఈ మతోన్మాదచర్యను కెవిపియస్ ఖండిస్తుందన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని అన్నారు.

# ప్రభుత్వ వైద్యసేవలు అందని ద్రాక్షేనా..?

**టేక్మాల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

ప్రగతికి పట్టుకొమ్మలు పల్లెసీమలని అంటారు. ఆపల్లెలను అభివృద్ధిపథంతో పాటు అన్నిరంగాల్లోనగ్రామీణప్రాంతాలను ముందుంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మారుమూల ప్రాంతాల ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావించింది. ఇంతకాలం ఏఎన్ఎం, ఆశావర్కర్ల సేవలకు మాత్రమే పరిమితమైన ఈ కేంద్రాలకు క్వాలిఫైడ్ వైద్యులతో గ్రామీణప్రజల చెంతకే ప్రభుత్వవైద్యం అందుబాటులోకి తెచ్చింది. ఆరోగ్య ఉపకేంద్రాల దశ మారేనా? టేక్మాల్ మండలపరిధిలోని పల్లెల్లో ఉపకేంద్రాలుంటే పట్టణాల్లో డాక్టర్లు నివాసముంటూ చుట్టపుచూపుగా విధులకు హాజరవుతూ మమ అని జీతాలు తీసుకుంటూ కాలం గడుపుతున్నారు. బుధవారం మండలపరిధిలోని పల్వంచ గ్రామంలోని పల్లె దవాఖానా వద్ద డాక్టర్ కోసం రోగులు ఎదురుచూసి వెళ్లిపోయారు. ఎలకుర్తి, వెల్పుగొండ, సూరంపల్లిలో ఆసుపత్రులు తెరిచి ఉంచినా అక్కడ డాక్టర్లు రాలేదు. వార్త పత్రికలో పల్లెవైద్యంపై వివిధకథనాలు ప్రచురితమైనా ఆ వైద్యాధికారుల తీరు మారలేదు. ఆదే నిర్లక్ష్యంతో యథాతథంగా వైద్యాధికారులు తమ నిర్లక్ష్యాన్ని చూపుతూ విధులకు దుమ్మాకొడుతూ మమ అనిపిస్తూ ఇళ్లలో కూర్చొని జీతం తీసుకుంటున్నారని విమర్శలున్నాయి. దీంతో గ్రామీణ ప్రజల చెంతకే ప్రభుత్వవైద్యం అందుబాటులోకి వచ్చింది అనుకున్నాం. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు అనుబంధంగా ఉండే ఈ ఉపకేంద్రాలను



పల్వంచలో పల్లె దవాఖానా మూసి ఉన్న దృశ్యం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పూర్తిస్థాయి వైద్యసేవలందించే విధంగా నిధులు అందజేసినా, ఇక్కడి వైద్యులు అందుబాటులో లేకపోతే ఎలా అని ఆయాగ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలస్థాయిలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే నామమాత్రపు వైద్య సేవలకు పరిమితమవుతున్న ఈదశలో పల్లె దవాఖానాలపై ఒకింత అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పల్లె దవాఖానాల్లోన ఎవరూ లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్ఎంపీలను, పిఎంపీలను ఆశ్రయించాల్సి వస్తున్నది. రోగం ముదిరి పరిస్థితి విషమిస్తే జిల్లాకేంద్ర ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తున్నది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనూ వైద్య సేవలు అంతంతమాత్రంగానే ఉండడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు. ఎంబిబిఎస్ చదివిన డాక్టర్లతోపాటు ఆయుష్ డాక్టర్లు, బిఎస్సీ నర్సింగ్ సిబ్బందిని ఈ దవాఖానాలకు కేటాయించారు. పిహెచ్‌సిల్లో ఓపిలేక రోగుల ఇబ్బందులు ప్రస్తుతం మండలకేంద్రాల్లో, పెద్ద గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఔట్ పేషెంట్(ఓపీ) సేవలే అందని పరిస్థితి ఉంది. పల్లె దవాఖానాలను పర్యవేక్షించాల్సిన మండలస్థాయి వైద్యాధికారుల అండదండలతోనే వీరి నిర్లక్ష్యానికి బీజం పడినట్లు చెప్పుకుంటున్నారు. అంతా మేము చూసుకుంటాం మేం చెప్పినట్లు విధులు చేయండి అంటూ అదేశాలను జారీచేశారని చెప్పారు. జిల్లాస్థాయి అధికారులెవ్వరూ స్పందించక పోవడంలో వారు ఇచ్చే మామూళ్ళ మత్తులోనే ఉన్నారనే అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆ మత్తులోంచి బయటకు వచ్చి ఆయా

## పదోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయి

**సిపి డా॥అనురాధ**



సిపి డా॥అనురాధను కలిసి పూలమొక్క అందిస్తున్న ఎస్‌పి మల్లారెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని సిపి డా॥అనురాధ అన్నారు. సిపి కార్యాలయంలో అడిషనల్ డిసిపిగా పనిచేస్తున్న ఎస్.మల్లారెడ్డికి ఎస్పీగా పదోన్నతి రావడంతో బుధవారం సిపి కార్యాలయంలో సిపి డా॥అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఎస్పీగా పదోన్నతిపొందిన మల్లారెడ్డిని సిపి అభినందించి మాట్లాడారు. ఎస్పీగా పదోన్నతి పొందిన ఎస్.మల్లారెడ్డిని రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసు అధికారులు కిరణ్, శ్రీధర్, పూర్ణచందర్, సిపి కార్యాలయ అధికారులు మహమ్మద్, ఫయాజుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ అజాద్, సిసి నితిన్‌రెడ్డి, పిఆర్ఓ మల్లికార్జున్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

## రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూసేకరణ గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ నిర్మాణానికి 18మంది పట్టాదారులైన రైతులతో భూసేకరణ కోసం బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిని తీసుకోవడం జరుగుతుందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తుల ద్వారా తెలపాలని రైతులకు సూచించారు. భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు సహాయం అందించడం జరుగుతుందని అధికారులు గ్రామసభలో వివరించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ ఆఫీస్ ఎవో సాజిత్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, రైల్వే ఏఈ సంజీవ్‌కుమార్, డిప్యూటి తహశీల్దార్ వేణుగోపాలరావు, శీను, చేర్యాల సీఐ, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, భూ నిర్వాసితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న కళ్యాణానికి

**ఎమ్మెల్యేకు ఆహ్వానం**



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం ఈనెల 29న నిర్వహిస్తుండడంతో కళ్యాణానికి హాజరుకావాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆలయ ఈవో బాలాజీ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం, స్వామివారి శాలువ, తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ నిర్వాహకులు మనోహర్, చిన్న మల్లికార్జున్, శివ మహారాజ్, వినయ్, వేదపండితులు ఆలయ ఈవో బాలాజీతో కలిసి కళ్యాణోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

## హరితహారం చెట్ల నరికివేత



హరితహారం చెట్లను నరకేసిన దృశ్యం

**టేక్మాల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం అధికారుల అవగాహనాలోపంతో నీరుగారి పోతుంది. హరితహారం పథకం కోసం ప్రతియేటా కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నా అధికారులు నిర్లక్ష్యంతో నాటిన మొక్కలు గొడ్డలివేటుకు గురవుతు న్నాయి. నాటినప్పుడు ఉండే ఉత్సాహం పరిరక్షణలో కరువైందనే చెప్పాలి. ప్రభుత్వ లక్ష్యంతో మొక్కలు పెంచాలి అని అధికారులు గుర్తించడం లేదు. బుధవారం టేక్మాల్ మండలపరిధిలోని చంద్రుతాండ గ్రామపంచాయతీ వెనక భాగంలో రోడ్డుకు ఇరువైపుల నాటిన సుమారు వందచెట్లను నరికేయగా, మొండివృక్షాలు కనిపించాయి. ఇది ఎక్కడో గ్రామంలోని మారుమూలన కాదు, గ్రామంలోకెళ్లే ప్రధాన రహదారి గుండా ఉన్న మొక్కలను నరికేశారు. నిత్యం ఈదారిలో ప్రయాణంచేస్తున్న సంబంధిత అధికారులు చూసినా చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోందని చెప్పొచ్చు. చెట్ల నరికి వేతపై పంచాయతీ కార్యదర్శి రాజును వివరణకోరగా, ఇది తనదృష్టికి రాలేదని, చెట్లను నరికినవారికి నోటీసులు అందజేస్తామన్నారు. మొక్కలు తిరిగి నాటేవిధంగా చూస్తామని పొంతనలేని సమాధానంచెప్పడం గమనార్హం.

## ఆలయ నిర్మాణానికి భూరి విరాళం

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీమహాలింగేశ్వరస్వామి ఆలయనిర్మాణానికి గ్రామానికి చెందిన అలుమల్ల అనంతలక్ష్మీ ఆధ్వర్యంలో వారి కుమారుడు అలుమల్ల శంకర్‌రెడ్డిపద్మలు వారి మనవడు, మనువరాలు రణధీర్‌రెడ్డి, శ్రీలతల ద్వారా 1లక్ష 16 రూపాయల భూరి విరాళాన్ని ఆలయకమిటీ సభ్యులు, గ్రామ మాజీసర్పంచ్ తోడేటి రమేష్‌కు బుధవారం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి సహకరించిన వారి కుటుంబసభ్యులకు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ నిర్మాణం కోసం విరాళం ఇవ్వాలనుకునే దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

## ఎస్సి వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

**హుస్నాబాద్‌రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

ఎస్సి వర్గీకరణ జరిగితే మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని మాలమహానాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు బోజు రవి అన్నారు. బుధవారం ఎస్సి వర్గీకరణ పై ఫిర్యాదులు స్వీకరించేందుకు వచ్చిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి, వన్‌మెన్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ షమీం అత్తర్‌కు ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తు వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సి వర్గీకరణ కంటే ముందు రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి, దళిత బంధు, ఎస్సి కార్పోరేషన్‌లలో లోన్లు తీసుకుని లబ్దిపొందిన వారి వివరాలను అధికారికంగా చూసుకోవాలని వివరించారు. అన్ని రంగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మాదిగలు ముందు లబ్దిపొందుతున్నారని వివరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

సిద్ధిపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో నివాసముంటున్న చెట్లపల్లి ఎల్లవ్వ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బుధవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**నర్సాపూర్ డిసెంబరు 18, ప్రభాతవార్త:**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలలని పేర్కొంటూ జిల్లాలోని అన్నిగ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా పాఠకుల కోసం గ్రంథాయాల్లో అన్ని వసతులు కల్పిస్తామని, ఈగ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసినిరెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో ఆమె ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈమేరకు జిల్లాలో మొత్తం 20 మండలాలకు 16గ్రంథాలయాలుండగా 4మండలాలు చిలిపిచెడ్, నార్సింగ్, మనోహరాబాద్, నిజాంపేటలలో గ్రంథాలయాలు లేవన్నారు. జిల్లాలోని 16గ్రంథాలయల్లో 15గ్రంథాలయాలకు శాశ్వత భవనాలుండగా ఒక్క రేగోడ్ మండలంలో భవనం లేక అద్దెభవనంలో కొనసాగుతదన్నారు.

కాగా ఈమండలంలో గ్రంథాలయ భవనానికి 50 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో నిర్మాణం చేపడుతామన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న శాఖాగ్రంథాలయాల్లో ఇప్పటివరకు లక్షా 48వేల 900 పుస్తకాలున్నాయని తెలిపారు. అయితే నర్సాపూర్ శాఖాగ్రంథాలయంలో సుమారు 13 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈగ్రంథాలయాన్ని లాంఛనంగా ప్రారంబించారు. ఈమేరకు కొత్త ఫర్నిచర్ వచ్చాయన్నారు. ఈనర్సాపూర్ గ్రంథాలయానికి కొత్తగా 80కుర్చీలు, 20టేబుల్స్, 20బెంచీలు, అల్మారాలు, రాక్స్‌లు వచ్చాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా గ్రంథాలయాల్లో 16 లైబ్రేరియన్‌లు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 7గురు రెగ్యులర్ లైబ్రేరియన్‌లు, 7గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. మెదక్‌లో ఒక సెక్రటరీ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మండలానికి ఒకసెక్రటరీ ఉండాలని దీనికోసం కృషిచేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు మొత్తం 23పోస్టులు మంజూరయ్యాని తెలిపారు. శివ్వంపేట, కొల్చారం మండలాల్లో ఉన్న గ్రంథాలయాల్లో మరు గుదొడ్ల నిర్మాణాలు చేశామని తెలిపారు. అయితే గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వాటి అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయాలసంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి తెలిపారు. నర్సాపూర్ లైబ్రేరియన్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా చెక్కులను పంపిణీచేశారు. ఈమేరకు నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికిచెందిన మీనాకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 25,000వేల రూపాయిల చెక్కును, అదేవిధంగా ఇదే మండలం కాగాజ్ మద్దూరు గ్రామానికిచెందిన రేఖకు సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన 19,000వేల రూపాయల చెక్కులను బాధిత లబ్దిదారుల కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
01.డీకంపోజర్ తయారీపై రైతులకు అవగాహన

## డీకంపోజర్ తయారీపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సంచాలకులు నూతన్‌కుమార్

**కంగ్టి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండలపరిధిలోని నాగూర్ గ్రామ శివారులో ఓ రైతు క్షేత్రంలో వేస్ట్ డికంపోజర్ తయారీపై రైతులకు వ్యవసాయ సంచాలకులు నూతన్‌కుమార్ అవగాహన కల్పించారు. బుధవారం ఆయన రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వేస్ట్ డికంపోజర్ వ్యవసాయంలో వినూత్న విప్లవానికి నాందిగా నిలుస్తుందన్నారు. రూ.20లతో కొనుగోలుచేసిన ఒకచిన్న బాటిల్ సేద్య స్థితిగతులను మారుస్తుందనానరు. దీంతో తయారుచేసిన ద్రావణాన్ని ఎకరాకు 200లీటర్ల చొప్పున ఆరు రోజుల వ్యవధితో నాలుగు సార్లు అందిస్తే చాలు భూమిలో సేంద్రీయ కర్బన శాతం అనూహ్యంగా పెరిగి దీని వల్ల టన్నుల కొద్దీ పశువుల ఎరువు వాడకుండనే రైతులు సులభంగా పంటలు పండించవచ్చాన్నారు. వేస్ట్ డికంపోజర్ తో ఫోలియర్ స్ప్రే వివిధ పంటలలో అనిన రకాల బ్యాక్టిరియా, ఫంగల్ మరియు వైరల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తార్ణాధికారి సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ పార్కు కోసం స్థల పరిశీలన



భూమిని పరిశీలిస్తున్న హుస్నాబాద్ ఆర్డీఓ

**కోహెడ, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సముద్రాల గ్రామంలో ఇన్నోవేషన్ పార్క్ కోసం బుధవారం హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట తహసీల్దార్ సురేఖ్, మండల ఆర్ఐ సురేందర్ తదితరులు ఉన్నారు.

## సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత

**సిద్ధిపేట అర్బన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** సేంద్రియ పదార్థాలతో పాటు జీవన ఎరువులను ఉపయోగించుకొని నేలలోని పోషకాలు పంటలకు సమగ్రంగా అందేలా చూడాలని మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేల, నీరు, వాతావరణం కాలుష్యానికి గురికాకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పంటలను పండించడమే సేంద్రియ వ్యవసాయమన్నారు. రసాయన ఎరువుల, పురుగుమందుల వినియోగం క్రమక్రమంగా తగిస్తూ సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ మండలంలో 14,355ఎకరాలలో వివిధ పంటలు సాగుచేస్తుండగా అందులో 12,980 ఎకరాలలో వరి, 270 ఎకరాలలో మొక్కజొన్న, 502 ఎకరాలలో పత్తి, 409 ఎకరాలలో కంది సాగుచేస్తున్నారని తెలిపారు. వీటిలో ఒక్కశాతం విస్తీర్ణంలో కూడా సేంద్రియ పద్ధతిలో సాగుచేయడం లేదన్నారు. సేంద్రియ వ్యవసాయసాగుతో పంటల పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచలను పాటిస్తూ వ్యవసాయం చేసి అధిక లాభాలను పొందాలన్నారు.

## చలో రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ శ్రేణులు



చలో రాజ్‌భవన్ తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అమెరికాలో అదానీపై నమోదైన కేసులలో జేపీసీ విచారణ చేపట్టాలని..మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఇచ్చిన చలో రాజ్‌భవన్‌కు సిద్ధిపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ నేతృత్వంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. చలో రాజ్‌భవన్‌కు తరలివెళ్లినవారిలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, పూజల గోపికృష్ణ, కలీం, ముద్దం లక్ష్మీ, తపెట్ట శంకర్, సాంబమూర్తి, రాజిరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కర్ణాకర్, జనార్ధన్‌రెడ్డి, అజమాత్, నవీన్, అరవింద్, రజని తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కోహెడ, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

కోహెడ మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం పక్కన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. త్రిదండి చినజీయర్ స్వామి శిష్యులు శేషం నవీన్‌కుమార్ అచార్యులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.